ఉదయం స్కూలుకిపోతుంటే జానికమ్మ కనిపించింది. మాధవం గుమ్మానికి దగ్గరగా నడుస్తూ గులాబీపూవు నారసాల్లోంచి దగ్గిరకు విసరాడు. ఆమె దిగ్గున చూచింది. నవ్వుతూ తీసుకుని తల్లో పెట్టుకుంది. అచ్ఛా! స్త్రీకి పూవులంటే అంత ప్రేమవేమో? మొగాడికి, ఆడది. మాధవం జయభేరీ మోగిస్తూ వెళ్ళిపోయేడు.

రాత్రి సినీమానుండి వస్తూన్నాడు, మాధవం ఆనారసాలవైపు చూసేసరికి ఆపరాని వుత్సాహం కలిగింది. గబగబ వెళ్లి తలుపుదగ్గరగా నిలబడిచూచేడు. జానికమ్మ గుమ్మంకడ్డంగా గాలికి కామోసు, యినుపమంచంమీద పండుకుంది కొంచెందూరంలో క్రిందనే యెవరో పండుకున్నారు. మెల్లిగా తలుపుతోశేడు. రెండురెక్కలు విడ్డాయి. గూట్లోకునుకుతూవున్న దీపం పూర్తిచేసేడు. యింతవరకూ సవ్యంగానేవుంది. ఆమెను లేపడమా......లేదా....అనే సందిగ్ధావసలో పడ్డాడు. జానికమ్మ అమాయికంగా తన కీప్రపంచంతోనే సంబంధం లేనట్టు వెల్లకితలా నిదురపోతోంది. మెల్లగా ఆమె చెంపమీద చేయివేశేడు. వెచ్చగా తగిలింది. ఆమెకదల్లేదు, మెదల్లేదు. అతనికి చొరవహెచ్చింది. మెల్లిగా మంచముమీద కూర్చున్నాడు. అతని అంతరాత్మయు ఈలక్ష్యానికి ఆందోళనపడుతూవుంది. గట్టిగా నరాలనొప్పులు నడలేటట్టు కావలించుకున్నాడు. ఆమె మాట్లాడలేదు. నిద్రిమత్తుచే ఆమెకీగోడవంతగా తెలియడం లేదు. స్ప్రింగుమంచం వల్ల కుదుపు ఆమెనిద్రికి యేమీా భంగంకాలేదు. మనవాడు జయభేరీ మోగించాడు. యింతవరకూ ఆదృశ్యాన్ని పట్టిపట్టి చూస్తున్న చంద్రుడు చటుక్కన మేఘాలమాటున దాక్కున్నాడు. మాధవం తొందరలో చేయి ఆమె మెడలోకి పోయింది. ఆమెతభుక్కున తృళ్ళిపడింది. కళ్ళకి యెదురుగా పర్వతంలాంటి మనిషి. కనిపించేసరికి గుండెలు బేజారెత్తి పోయేయి కామోసు "అమ్మో!" అని అరచింది.

తరువాత "దొంగ! "దొంగ!" అని కేకవేసింది, మాధవం మంచముదిగి దారిపట్టాడు సైడుకాల్వలో పడ్డాడు. ఇనస్పెక్టరు చూచీ నర్దుకుంటూ బేటరీ లైటువేశాడు. మాధవం పరిగెట్టడం అతను చూచేడు కాని ఫలానా అని మాత్రం అంతగా చీకట్లో గుర్తించలేకపోయేడు. జానికమ్మకి మాత్రం మాధవం అని తెలుసు.

మర్నాడుదయాన్నే మాధవం మాయింటికి వస్తున్నాట్ట: మామూలుగా జానికమ్మ కనిపించింది గబగబ లోపలికి పారిపోయి తండ్రితోసహా యీావలికివచ్చింది. మాధవాన్ని వేలుతో చూపిస్తూంది. ఆదృశ్యం చూచాడు అంతే? పరుగో పరుగో ఎవ్వరికి చెప్పకుండా మహారాణీపేటకి మఖాంమార్చేశాడు. అచ్ఛాస్త్రీలో యెల్లాంటివాళ్ళున్నారు.

## భ్రాంతియా?—పిశాచమా?

జె. యస్. వి. శేషగిరిరావు.

౧ మావూళ్లో ఒకబ్రాహ్మణు డున్నాడు. ఆయనపేరు కృష్ణశాస్త్రి సకల శాస్త్రపారంగతుడు కూడాను. ఆయనకు దాదాపుగా ౮0 సంవత్సరాలుంటాయి. ఆయన భార్యపేరు కమలప్రియ. 20 పండ్లపడుచు, ఉంగరముల జుట్టు తీర్చి దిద్దిన కనుబొమ్మలు, ఆకర్ణాయతనేత్రిము

లు, ముఖానికి తగ్గట్టు బుల్లిముక్కు, నవ్వుపోయు గము, దొండపండువంటి యధరము ఈమెను అలంకరించేయి. బొమ్మలావణ్యమంతా ఈమె యందే ఉండేది. ఇదివరకీమె పల్లెటూరిలో ఉండినను, ఇప్పుడు పట్నవాసముచేరే సరికి నవీన నాగరీకతతో కొంచెము అడుగు వేసింది. చంకల వరకు జాకెట్టు, పెడపాపిట, ఓణులు కుచ్చుజడ ఈమెను అలంకరించేయి నూతనంగా.

వీరియింటికి మంచినీళ్ళచెఱువు అరమైలుదూరముంది. కమలప్రియ ఎప్పుడూ 4 గంటలకి నీళ్ళకొరకు చెఱువుకొస్తుంది. నీళ్ళకు వెళ్ళినపుడు మొగము దీనంగా వుంటుంది. చల్లనిగాలికి మనస్సు వికలతచెంది విచారించుచు రాబోలు.

ఆ సాయంకాలము. 6 గంటలయింది. దివాంధములు సంచారమునకై బయలుదేరేయి. స్త్రీలు నిలువుటద్దముల ముందు శృంగారించుకొనుచున్నారు. పశ్చిమదిక్కు గారికేయ ధాతువోలె ఎర్రగానుంది.

అట్టితటి కృష్ణశాస్త్రి "ఒసేయ్, ఇంట్లో ఏం చేస్తున్నావే. ఓసారీటు ఇల్లారా. ఇంట్లో అస్తమానూ ఏదో పుణికింతాలు పెట్టుకుంటావు? రిప్లైలేదు. శాస్త్రిలోనికి వెళ్ళేడు. భార్యఇంట్లో కానరాలేదు. దొడ్డిలో వెతికేడు. కనపడలేదు. చెఱువుకు వెళ్ళిందని నిశ్చయించేడు.

"ఒకవేళ చెఱువుకెళ్ళినా ఇంత ఆలస్యమెందుకు. ఇంతవరకు అక్కడ ఏంచేస్తుంది. నేను 4 గంటలకు వెళ్ళి నీళ్ళు పెందలాడే తెచ్చుకోవే అని మొత్తుకొన్నాను. ఆరు గంటలైతే గాని ఇంటికిరాదు. కొంచెము కేకవేస్తే సాయంకాల పద్మమువలె ముడుచుకొంటుంది మొగము. నాకైనా దాన్ని అనటానికి మనస్సొప్పదు. అంటే ఒక వేళ ఎక్కడికైనా లేచిపోతుందనే భయము. నేను ముసలివాడను కానుమరి......ఏదో స్త్రీ చపలత్వం......ఇప్పటకు 7 అయింది...... ఇంకా రాలేదు....ఆకాస్త పనీ చేస్తుందేమో?... అంతపనే!......చెయ్యదు. ముమ్మాటికి చెయ్యదు. అయినా నేను కూడా చెఱువుకు వెడ్తాను. దీని తల్లిసిగొయ్యా. అక్కడ ఏంచేస్తుందో చూస్తా, అని బయలుదేరేడు చెఱువుకు శాస్త్రి. చెఱువుదగ్గరకు వెళ్ళేడు. "ఒసేయ్. ఎక్కడున్నావే. ఇంతవరకేం జేస్తున్నావే! నీ మొఖంతగలయ్యా, అని బిగ్గరగా పిలచేడు. జవాబు శూన్యం. కొంచెము ముందు కెళ్ళేడు. పావంచాలమీద బిందెను చూసేడు. ఆబిందె మీద. అ. కృ. అని చూచేడు. బిందె తనదే అని అనుకొన్నాడు. అక్కడ గంటసేపాగి, భార్యరాక పోవుట చూచి, విసుగుజెంది, బిందెను పుచ్చుకొని ఇంటికభిముఖుడయ్యేడు. "బిందె పావంచాలమీద వదిలేసి వెళ్ళింది. అది అసలు ఉందో, చచ్చిందో, దిగమారిందో, లేచిపోయిందో తెలియదు. రేపుపొద్దున్నవరకు చూస్తాను. లేకపోతేనా......" అని తిట్టుతూ ఇంటికి చేరేడు శాస్త్రి.

రోజులు గడచినవి 15. ఇంకా రాలేదు కమలప్రియ, శాస్త్రి, శ్రాద్ధాదిక్రియలు కమలప్రియకు చేసేడు. నెలయిందో లేదో మరియొక పిల్లను వెయ్యిరూపాయలకు కొనుక్కొని వివాహము చేసికొన్నాడు. 6 నెలలు గడవగా పెద్దదయింది. కాపరానికి వచ్చింది. రోజులు గడవగా గర్భము తాల్చింది. ఈమెపేరు రాధ. ఒకరోజున జ్వరమువచ్చింది. ఆజ్వరము 15 రోజులువరకుంది. ఊళ్ళో అమ్మలక్కలు రాధతో "రాధా! నీసవతి నిన్ను పిశాచమై పట్టుకొంది. ఏమైనా రక్షరేకులు కట్టించుకోవమ్మా" అని సలహా

ఇచ్చేరు. శాస్త్రి ఆమాటవినడంతోడనే బూడిదభైరాగులను పిలచి రక్షరేకులు కట్టించేడు. ఆమె మెడుంతా వస్తువులు లేవు కాని రక్షరేకులు పేరులు చాలా యున్నాయి. ఆమెశరీరం, చేతులు రక్షరేకులమయం శాస్త్రికి ఏమిచేయుటకు తోచడంలేదు. దేముళ్ళ కైన్నైనా మ్రొక్కేడు. లాభం లేకపోయింది. రాధకృశించి పోతుంది దినదినము.

3 కాకినాడలో ఒకవర్తకు డున్నాడు. అతని పేరు మోహనరావు అతను లక్షల కధికారి ఒకనాటి సాయంకాలమున ఉపవనములో నొక వృక్షముక్రింద ఒకతిన్నెమీద కూర్చొన్నాడు. అప్పుడు అతని భార్యవచ్చి అతనిమీద చేయి వైచి కూర్చొంది. వారిద్దరు ఇట్లు మాట్లాడుకొనుచున్నారు.

భార్య:—ప్రియా, సాయంకాలమును అలంకరించు ఆపక్షిమిథునమును కాంచితివే? ఆహా! పక్షులలో నెంతప్రేమ !

మో:—కమలప్రియా! అవును చూచితిని. మనకంటె ఎక్కువప్రేమ పక్షులకే......అవును కాని మరచిపోయేను......నీకొరకు ఎంతపరితపించునో ఆపిచ్చి బ్రాహ్మణుడు..."

కమ:—నాథా మీరు ఆమాట తలపెట్టవలదు. ఆమాట నాకు జ్ఞాపకము వస్తున్నప్పుడు నాకు భావోద్రేకాలుప్పొంగుతాయి...ఆబ్రాహ్మణుడు ఎంత విలపించునో—బ్రతుకునో?...మ్రగ్గునో?...దీనికంతకు నేనే కారణముగదా? స్త్రీలు కడు సాహసవంతులు. సాహసించిన నెంతపనినైనా చేయగలరు. భర్తను విడచి, పిల్లలకు దూరమై, ప్రేమయే ముఖ్యమనియెంచి, యుక్తాయుక్తములు గుర్తెరుంగక, అనేక సాహసకార్యములను చేయుచున్నారు. ఓభారతరాజమా! మంచిగంధ సమూహములో విషవృక్షము భాతిపెరుగుచున్నారు గదా! భరతమాతా, నీనోము లింకను ఫలింపవయ్యె, వన్నెకెక్కిన నీఖండములో ఇటువంటివారుండ నీవెట్లు తీతంబ గుదువు. అనసూయా సుమిత్ర్యాదులుండిన నీ ఖండములో నిటువంటివారా?...తలచుకొనిన కడుపునీరై పోవుచున్నది. నేనిట్టి పాడుపనికొడిగట్టితిని. బ్రాహ్మణకులమునకు దాపరించితిని గదా!......"

మో:—చాలు, చాలు, నీకేమైనా మతిపోయిందా. ఇక నీశ్రీరంగనీతులు కట్టిబెట్టు. అంత విచారంగా ఉంటావెందుకు. సుఖంగా కాలక్షేపం చేద్దాం..."

కమ:—సరే కాని ఏవరో స్త్రీవచ్చుచున్నది. మీరు లోనికి వెళ్లుడు. నే నీమెతో ప్రసంగించెదను. (మోహనుడు వెళ్లును.)

స్త్రీ:—అమ్మగారూ నమస్కారము. నేనొక పేదబ్రాహ్మణస్త్రీని.

కమ:—అమ్మా మీదేవూరు? మీనామధేయమేమిటి?

స్త్రీ:—మాది అమలాపురం నన్ను రాధయని పిలచెదరు.

కమ:—అమ్మా మీరెచ్చటకు పోవుచుండిరి?


రాధ:—అమ్మా. మేము సామర్లకోట పోవుచుంటిమి. నన్ను నాసవతి చాలాకాలమునుండి పిశాచమయి బాధించుచున్నది. అనేక రక్షరేకులు కట్టించుకొంటిని. కాని లాభము లేకపోయింది. సామర్లకోటలో మంచిభూతవైద్యుడు గలడని వినికిడి. అక్కడకు పోవుటకు బయలుదేరితిమి. నిన్నరాత్రి కోటిపల్లిసత్రములో బసచేస్తిమి. అక్కడ మామూలు దొంగలు

దొంగిలించినారు. మీరు దాతలని విని మీ సన్నిధికి వచ్చెను.

కమ:—మీ భర్త ఎచ్చట నుండెను ?

రాధ:—వీధిలో అరుగుమీద.

కమ:—లోనికి తీసికొనిరమ్మా. బయట ఎందుకు ?



ఇంతలో మోహనుడు ముందు రాధ, భర్త లోనికి వచ్చెదరు. కమలప్రియ ఆ బ్రాహ్మణుని తదేకదృష్టితో చూస్తుంది. ఆ బ్రాహ్మణుడు ఆమె కేసి తదేకదృష్టితో చూస్తున్నాడు. అప్పుడు కమలప్రియ ఆ బ్రాహ్మణుని పాదములమీద బడి "నాథా, నేను నీ భార్యయగు కమలప్రియను బాగుగా గుర్తించితిరా ? నేను చావలేదు. స్త్రీ చపలత్వము చేత సాహసించి నేనిట్టి పని చేసితిని. నేను ఘోర వాదిసకరముల బాధ పొందకుండ వరమునివ్వండి.

పేద బ్రాహ్మణుడు విలవెలబోయి చూచుచుండెను. మోహనుడు శాస్త్రితో "శాస్త్రి గారూ నమస్కారము. నేను మీకు కావలసిన ధనము నిత్తును మీకు ఇక్కడ గృహము కట్టించెదను. ఇచ్చటనే మీరు సుఖముగా నుండుడు?

కమలప్రియ:—రాధా, చెల్లెలా, నేను చచ్చి పిశాచమయి మిమ్ములను బాధపెట్టుచుంటినని మీరు భ్రాంతిపడితిరి.

రాధ:—ఇసీ! పిశాచము అనునది లేదుకాబోలు పట్టి భ్రాంతి భ్రాంతియే పిశాచము. భ్రాంతిచేత చావలె శరీరమును శుష్కింపజేసి చివరకు ప్రాణములను కూడ త్యజించువారనేకులు గలరు. పాఠకులారా! పిశాచమనునది లేదు భ్రాంతియే. ఇక శలవు.

464